క్లుప్తంగా

చేవెళ్ల డిక్లరేషన్‌పై ప్రచారం

కడెం: చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ నాయకులు ఊరూరా ప్రచారం చేస్తున్నారు. మండలంలోని మాసాయిపేట్, నర్సాపూర్, గొండుగూడ గ్రామాల్లో డిక్లరేషన్ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, భూషణం, రమేశ్, రాజన్న తదితరులు ఉన్నారు.

జయప్రదం చేయండి

కుభీర్: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో వచ్చే నెల 3న జరిగే పద్మశాలి శంఖారావంను జయప్రదం చేయాలని పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర ఉమాశంఖర్ అన్నారు. ఈమేరకు ఆయన మంగళవారం కుభీర్‌లో విలేకరులతో మాట్లాడారు. విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో పద్మశాలీలకు దక్కాల్సిన వాటా కోసం పోరాడేందుకు శంఖారావం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాఖీ వేడుకలు

భైంసాటౌన్: భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులు, తోటి విద్యార్థులకు, అధ్యాపకులకు రాఖీలు కట్టారు.

మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్‌చైన్‌గేట్: మీసేవ నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నిర్మల్ అర్బన్ తహసీల్దార్ మల్లేశ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయనకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు మీసేవ నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు పవన్ కుమార్ మాట్లాడుతూ మీ సేవలకు అందించే కమీషన్ పెంచాలని కోరారు. అంతకుముందుకు తహసీల్దార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు తోట ప్రవీణ్, కూన రాకేశ్, అలీముద్దీన్, ఆదిల్, రాము తదితరులు పాల్గొన్నారు

రెండో ఏఎన్‌ఎంల వంటావార్పు

నిర్మల్‌చైన్‌గేట్: వైద్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వర్తిస్తున్న రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వారు చేపట్టిన నిరవధిక సమ్మె 23 రోజుకు చేరింది. మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరం వద్ద రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. వీరి శిబిరం వద్దకు పలు సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. ఇందులో వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కృష్ణ మోహన్‌గౌడ్, రమణారెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జుట్టు గజేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు .

పరిశుభ్రత పాటించాలి

భైంసారూరల్: పరిసరాల పరిశుభ్రత పాటించాలని డీఎల్‌పీఓ శివకృష్ణ అన్నారు. డ్రై డేలో భాగంగా మంగళవారం మండలంలోని తిమ్మాపూర్‌లో డీఎల్‌పీవో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచనలు చేశారు. పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ పరిశుభ్రతపై ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి అవగాహన కల్పించారు. సర్పంచ్ కనీస్ ఫాతిమా, కార్యదర్శి యోగేశ్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలపై దృష్టి సారించండి

కుంటాల: హరితహారంలో నాటిన మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని భైంసా డీఎల్‌పీవో శివకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని సూర్యాపూర్‌బృహత్ ప్రకృతి వనంలో నాటిన పండ్ల మొక్కలు పరిశీలించారు. ఏపుగా పెరగడంతో కార్యదర్శి రాజును అభినందించారు. డంపింగ్‌యార్డ్, వైకుంఠ ధామం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీవో రహీం తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేస్తున్న నరేంద్రబాబు

లక్ష్మణచాంద: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని వడ్యాల్‌తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. అరవింద్‌కుమార్, మండలాధ్యక్షుడు నర్సయ్య, పరమేశ్వర్, కిష్టయ్య, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రాఖీ ఆఫర్

భైంసాటౌన్: రాఖీ పౌర్ణమి సందర్భంగా ఈనెల 30,31 తేదీల్లో ఆర్టీసీలో ప్రయాణించే మహిళా ప్రయాణికులు విలువైన బహుమతులు గెలుచుకోవచ్చని డీఎం అమృత ఓ ప్రకటనలో తెలిపారు. సదరు తేదీల్లో బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు బస్ టికెట్ వెనకాల పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్‌లోని డ్రాప్ బాక్స్‌లో వేయాలన్నారు. అనంతరం విజేతలను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతి అందిస్తామని తెలిపారు. పండుగ సందర్భంగా హైదరాబాద్, నిర్మల్, నిజామాబాద్‌కు అదనపు సర్వీసులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

దేదీప్యమానంగా ‘దేవరకోట’

- స్వామివారికి ఊంజల్‌సేవ
- ఘనంగా సహస్ర దీపార్చన
- తిలకించేందుకు తరలివచ్చిన భక్తులు



దీపాలు వెలిగిస్తున్న భక్తులు



స్వామివారి ముంజాల్ సేవలో మంత్రి సతీమణి విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్, తదితరులు

నిర్మల్: భక్తుల పాటలు పాడుతుండగా.. శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు తన్మయత్వంతో ఊయలలూగాడు. సహస్ర దీపాలంకరణతో దేవరకోట దేదీప్యమానంగా వెలిగింది. జిల్లాకేంద్రంలోని దేవరకోట లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఊంజల్‌సేవ, అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ పూజలు, మహిళామణులు సహస్ర దీపార్చన కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాన్ని రంగువల్లులతో అలంకరించారు. వేడుకలో ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ఇన్‌చార్జి ఈవో రంగు రవికిషన్, ధర్మకర్తలు అయ్యన్నగారి శ్రీనివాస్, చిలువేరి గంగాధర్, దేవేందర్‌గౌడ్, జాప అనిల్, దార్ల సుజాత, ఉడ్గిరి రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నిర్మల్‌లో క్రీడాజ్యోతితో విద్యార్థులు



కడెం: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నిర్మల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఫిజియోథెరపిస్ట్ కిరణ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బేస్తవార్‌పేట్‌లోని వాగ్దేవి విద్యామందిర్‌లో మంగళవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు క్రీడాజ్యోతితో మార్చ్‌ఫాస్ట్ చేశారు. పలు యోగాసనాలు ప్రదర్శించారు. ఇందులో కరస్పాండెంట్ నాయిడి మురళి, ప్రిన్సిపాల్ శంకర్, పీఈటీ అంజి తదితరులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో ఫ్లేర్ ఉన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. హెచ్‌ఎం ఎల్లన్న, ఉపాధ్యాయులు ఉమారాణి, భీమేశ్, సీఆర్పీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులను, పీఈటీని సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.శ్రీలత, ఉపాధ్యాయులు నరేందర్, రాజేశ్వర్, రవీందర్, సురేశ్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

భైంసా: ముధోల్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో మంగళవారం తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. అనంతరం క్రీడాకారులు జి.దేవేందర్, డి.శ్రీకాంత్‌ను సన్మానించారు. ప్రధానాచార్యులు సారథి రాజు తన కూతురు మోక్షశ్రీ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు రూ.ఐదు వేలను విరాళంగా అందించారు.

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విజయ హైస్కూల్, శిశుమందిర్, జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో ధ్యాన్‌చంద్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. మంజులాపూర్‌లో క్రీడాజ్యోతి వెలిగించి ర్యాలీ నిర్వహించారు.

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. స్థానిక శ్రీ గౌతమి పాఠశాలలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ రేగుంట రవీందర్, వినాయకరావు, పర్యవేక్షకులు గంగుతాయి, స్వరూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘లబ్ధిదారుల నుంచి కమీషన్లు తీసుకుంటున్నరు’



తానూరులో అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తానూరు: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తుల వారికి అందించే రూ.లక్ష సాయం పంపిణీలో బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులే లబ్ధిదారుల నుంచి 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్‌రావు పటేల్ ఆరోపించారు. మంగళవారం తానూరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో దళారీ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. అర్హులకు కాకుండా బీఆర్ఎస్ నాయకులు,అధికారులు తమకు అనుకులంగా ఉన్న వారికి కట్టబెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వస్తేనే దళారీ వ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. అనంతరం రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆనంద్‌రావ్ పటేల్ అన్నారు. మంగళవారం తానూరులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరిట సామాన్యులపై భారం మోపుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజద్‌షేక్, పుర్కన్, మౌలాషేక్, బోల్సా ఉపసర్పంచ్ భీంరావ్, సాజిత్, అక్బర్‌ఖాన్, సత్తార్, లతీఫ్, భగవాన్‌రావ్ పటేల్, గౌతమ్, తదితరులు ఉన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న ఆశవర్కర్లు

ఖానాపూర్: తమ సమస్యలు పరిష్కరించి.. ప్రతి నెలా రూ.18 వేల వేతనం చెల్లించాలని కోరుతూ మంగళవారం ఆశవర్కర్లు పట్టణంలో ఎమ్మెల్యే రేఖానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ మాట్లాడారు. 5న ఆశ డేను పురస్కరించుకొని పీహెచ్‌సీల ఎదుట ధర్నాతోపాటు వచ్చే నెల 11న చేపట్టే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని కోరారు. గంగామణి, ఆశాలు స్వాతి, కమల, వినోద, మమత, జ్యోతి, దేవిక, అనసూర్య, మంజుల, త్రివేణి తదితరులున్నారు.

భైంసా: తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మంగళవారం ముధోల్ డివిజన్‌లోని ఆయా మండలాల ఆశవర్కర్లు ముధోల్‌లో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు గైని మురళిమోహన్, ఆశవర్కర్లు ఉన్నారు.

విద్యుత్ లైన్ మార్చాలని ఆందోళన

కుభీర్: తమ ఇళ్లపై నుంచి వెళ్తున్న 11కేవీ విద్యుత్ లైన్ మార్చాలని కుభీర్ మండల కేంద్రంలోని నయాబాది కాలనీవాసులు మంగళవారం సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులకు విన్నవిస్తే రోడ్డు మధ్య నుంచి విద్యుత్ లైన్ వేసేందుకు గతేడాది రూ.4.70లక్షలు మంజూరు చేశారన్నారు. కానీ పలువురు గ్రామస్తులు రోడ్డు వెంట లైన్ వేయొద్దని విద్యుత్ అధికారులు చేపట్టిన పనులు నిలిపివేశారని పేర్కొన్నారు. ఆందోళన సమాచారం తెలిసి డీఈ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ అజీజొద్దీన్ కాలనీకి వెళ్లి విద్యుత్‌లైన్ పరిశీలించారు. సబ్‌స్టేషన్‌లో సర్పంచ్ భర్త విజయ్, వైస్ ఎంపీపీ మోహినొద్దీన్‌తో మాట్లాడారు. గ్రామస్తులు వినకపోవడంతో అధికారులు వెనుదిరిగారు.





నిరీక్షించి.. నీరసించి..

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మంగళవారం ఉదయం 9.30గంటలకు ప్రారంభించాల్సిన ర్యాలీకి మంత్రి ఐకేరెడ్డి గంటన్నర ఆలస్యంగా హాజరయ్యారు. దీంతో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఎండలో నిరీక్షించి నీరసించిపోయారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



పరామర్శ

ఖానాపూర్: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ వీఆర్‌ఏ కుంటాల గంగారాం అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ప్రవీణ్‌ను పరామర్శించారు.

ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం..

పట్టణంలోని హుదా మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని జాన్సన్ నాయక్ ప్రారంభించి మాట్లాడారు. టెట్, డీఎస్సీ ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఉర్దూ మీడియం అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలువురికి నోట్‌బుక్‌లు అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఖలీల్, శ్రావణ్, మైనార్టీ నాయకులు ఉన్నారు.

పంటల వివరాలు నమోదు

లోకేశ్వరం: వర్షాకాలంలో సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని ఏఈవో మౌనిక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతులు వివరాలను నమోదు చేసుకున్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్‌లో పంటల వివరాలను ఏఈవో అంబాజీ నమోదు చేశారు. కూచన్‌పెల్లిలో సోయాబీన్ పంటను పరిశీలించి తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు.

నేడు ఎమ్మెల్యే రాక

లోకేశ్వరం: మండలంలోని సాథ్గాం, బాగాపూర్ గ్రామాల్లో అబివృద్ధి పనులకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేస్తారని బీఆర్‌ఎస్ కన్వీనర్ శ్యాంసుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు రావాలని కోరారు.

వడ్డెరబంధు ప్రకటించండి

లక్ష్మణచాంద: వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి వడ్డెరబంధు ప్రకటించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్రంలో 1977 కంటే ముందు వడ్డెరలు డీనోటిఫైడ్ ట్రైబ్‌లో ఉన్నారని.. తర్వాత బీసీ జాబితాలో చేర్చి అన్యాయం చేశారన్నారు. రాళ్లు కొడుతూ మట్టి పని చేస్తూ జీవనం సాగించే వడ్డెరలకు రూ.10 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు నాగన్న, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కారదర్శి రవీందర్, రాజు, సభ్యులు శివరాజ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్రంలోని వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఓట్లు చీల్చేందుకే కాంగ్రెస్ పోటీ



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చేందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్మల్ పట్టణం, సారంగాపూర్ మండల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మల్ నియోజకవర్గంలో బీజేపీని ఓడించేందుకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటిగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అధికారుల మీద ఒత్తిడి తీసుకొచ్చి బీజేపీ నాయకుల ఓట్లు గల్లంతు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తలు పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ లిస్టు సరి చేసి బీజేపీకి ఓట్లశాతం పెరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో బీజేపీ నాయకులు అంజు కుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీగాదె విలాస్, పట్టణ అధ్యక్షుడు అరవింద్, మండలాధ్యక్షుడు విలాస్, భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ వీరయ్య, కౌన్సిలర్లు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

‘నిర్మల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం’



కాంగ్రెస్‌లో చేరిన వారితో శ్రీహరిరావు

నిర్మల్‌చైన్‌గేట్: వచ్చే ఎన్నికల్లో నిర్మల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. మంగళవారం మామడ మండలం కిషన్‌రావుపేట్ గ్రామ యువకులు జిల్లా కేంద్రంలోని శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసిగిపోయారని.. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన వస్తున్న మీకోసం పాదయాత్రకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొల్లోజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నాభావు సాఠే బాటలో నడవాలి



తిమ్మాపూర్‌లో పూలమాలలు వేస్తున్న నేతలు

భైంసారూరల్: అన్నాభావు సాఠే చూపిన బాటలో నడవాలని అన్నాభావు సాఠే కమిటీ ముధోల్ తాలుకా అధ్యక్షుడు ఉత్తం బాలేరావు అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్‌లో సాఠే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చాకెటి లస్మన్న, రమేశ్, గంగాధర్, దశరథ్, గజ్జారాం, ముత్తన్న, శ్రీకాంత్, పోశెట్టి, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని మొగ్లి గ్రామంలో మంగళవారం అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా మాదిగ సంఘం తాలుక అధ్యక్షులు ఉత్తం బాలేరావు సాఠే చిత్రపటానికి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బాశెట్టి రాజన్న, సర్పంచ్ పుండలిక్, ఎంపీటీసీ లక్ష్మణ్, గోవింద్‌రావుపటేల్ తదితరులు ఉన్నారు.

‘బీఆర్‌ఎస్ నాయకులపై విమర్శలు మానుకోవాలి’

తానూరు: బీఆర్‌ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌రావ్ పటేల్ విమర్శలు చేయడం మానుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న అన్నారు. మంగళవారం తానూరు పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తానూరులో బీసీ కులవృత్తులకు అందించే రూ.లక్ష సాయంలో బీఆర్‌ఎస్ నాయకులు 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారనడం అవాస్తవమన్నారు. మండలంలో 42 మంది బీసీలకు రూ.లక్ష చొప్పున చెక్కులు అందించామన్నారు. సర్పంచ్ తాడేవార్ విఠల్, రాములు, భీమ్ పవార్, కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలో ఉన్న సోన్ కేజీబీవీలో వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఉపన్యాస పోటీలో ప్రథమస్థానంలో సోఫీనగర్ గురుకులం విద్యార్థులు, ద్వితీయ స్థానంలో కేజీబీవీ సోన్ విద్యార్థులు, తృతీయస్థానంలో సారంగపూర్ మహాత్మా జ్యోతిబాపూలే, లెఫ్ట్ పోచంపాడ్ బాలికల గురుకులం విద్యార్థులు నిలిచారు.

వ్యాసరచన పోటీల్లో ప్రథమస్థానంలో మామడ మండలం కొర్టికల్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ద్వితీయస్థానంలో సోఫీనగర్ బాలికల గురుకులం విద్యార్థులు, తృతీయస్థానంలో సారంగపూర్ మహాత్మా జ్యోతిబాపూలే ఉన్నత పాఠశాలల విద్యార్థులు నిలిచారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. కేజీబీవీ జిల్లా అధికారి శ్రీదేవి, సెక్టోరియల్ అధికారి లింబాద్రి, స్పెషల్ ఆఫీసర్ లతాదేవి, న్యాయ నిర్ణేతలుగా కదార్ల రవీంద్ర, మధుసూదన్ వ్యవహరించగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు ‘దళితబంధు’ అందజేయాలి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న న్యూవెల్మల్ గ్రామస్తులు

సోన్: అర్హులకు దళితబంధు సాయం అందించాలని మండలంలోని న్యూవెల్మల్ గ్రామస్తులు మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మంత్రి ఐకేరెడ్డికి వినతిపత్రం అందించారు. మాజీ సర్పంచ్‌లు తోట సాయన్న, రొడ్డ రాజేశ్వర్ మాట్లాడుతూ రెండో విడతలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మంత్రి అల్లోల అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని గురడి రెడ్డి కాపు సంఘ భవనంలో మాట్లాడారు. నర్సాపూర్(జి)కి చెందిన ముదిరాజ్ ,గంగపుత్ర, అంబేద్కర్, వడ్డెర సంఘాల సభ్యులతోపాటు టెంబరేణి, రాంపూర్, కుస్లీ గ్రామాలకు చెందిన 250 మంది మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ నాయకులు జీవీ.భూమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రాంరెడ్డి, జెడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సుభాష్‌రావు, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ ధర్మాజీగారి రాజేందర్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, కోఆప్షన్ సభ్యులు ఫసి, కొండ్ర రమేశ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా సాగండి

దిలావర్‌పూర్: నియోజక వర్గంలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని మంత్రి ఐకేరెడ్డి తనయుడు, బీఆర్‌ఎస్ నాయకులు గౌతమ్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఆత్మీయ పలకరింపు పేరిట సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు న్యూలోలం, మాడేగాం, గుండంపల్లి గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జెడ్పీకోఆప్షన్ సభ్యుడు సుభాష్‌రావు, కె.దేవేందర్ రెడ్డి, కోడె రాజేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, అనిల్, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ధనె రవి, నీవన్, సప్పల రవి తదితరులు పాల్గొన్నారు.